క్లుప్తంగా

సీఎం జగన్‌ను కలిసిన పరమేశ్వరరావు



సీఎం జగన్‌మోహన్‌రెడ్డితో పరమేశ్వరరావు

పాలకోడేరు: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని గొరగనమూడి గ్రామానికి చెందిన వైఎస్సార్ సీపీ నేత, చేనేత విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బళ్ళ పరమేశ్వరరావు గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. తనపై నమ్మకంఉంచి చేనేత విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమించినందుకు సీఎం వైఎస్ జగన్‌కు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే డీసీసీబీ చైర్మన్, ఉండి ఎమ్మెల్యే అభ్యర్థి పీవీఎల్ నరసింహరాజుకు కృతజ్ఞతలు తెలిపారు. సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ విజయానికి తన వంతు కృషి చేస్తానని, అలాగే చేనేత రంగం కార్మికుల అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు.

ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన



పెదపుల్లేరులో శివాలయ నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న పీవీఎల్, టీటీడీ మాజీ సభ్యుడు రామరాజు

ఉండి: పెదపుల్లేరు గ్రామంలో భ్రమరాంభికా మల్లిఖార్జునస్వామి ఆలయ నిర్మాణానికి గురువారం వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పీవీఎల్ నరిసింహరాజు, టీటీడీ మాజీ సభ్యుడు గోకరాజు రామరాజు పూజా శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శివాలలయ నిర్మాణానికి పెదపుల్లేరు గ్రామ పెద్దలు, భక్తులు కలసికట్టుగా ముందుకు రావడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో గొల్లరాజు, సుచిత్ర కృష్ణంరాజు, రంగరాజు, కమిటీ సభ్యులు, గ్రామస్తులు పెద్ద పెత్తున పాల్గొన్నారు.

పోచమ్మ తల్లికి 3 కాసుల బంగారం సమర్పణ



అమ్మవారికి బంగారం సమర్పిస్తున్న దృశ్యం

వీరవాసరం: మండలంలోని గండి పోచమ్మ తల్లి అమ్మవారికి మూడు కాసుల బంగారాన్ని గురువారం సమర్పించారు. ముందుగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామానికి చెందిన మద్దాల రామకృష్ణమ్మ దత్తత కుమారుడు నాగబుల్లి తాతయ్య కుమార్తెలు పద్మ,గాయత్రి దేవి, శారదా, సీతామహాలక్ష్మి, ఉమా దేవి, ఇందిరాదేవిలు అమ్మవారికి మూడు కాసుల బంగారాన్ని బహుకరించారు. మద్దాల అప్పారావు, గుండా నరసింహారావు, దాతలు పాల్గొన్నారు.

జగన్ పాలనకే ప్రజల మొగ్గు

- వైఎస్సార్ సీపీ ఉండి ఎమ్మెల్యే అభ్యర్థి పీవీఎల్ నరసింహరాజు
- ఆకివీడులో ఎన్నికల ప్రచారం



స్థానిక సంతపేటలో ప్రచారం నిర్వహిస్తున్న వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పీవీఎల్ నరసింహరాజుకు హారతులు పడుతున్న మహిళలు

ఆకివీడు: గత ఐదేళ్లుగా సంక్షేమ పాలన అందించి ప్రజల హృదయాల్లో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సుస్థిర స్థానం సంపాదించుకున్నారని, మళ్లీ జగన్ పాలనకే ప్రజలు మొగ్గు చూపిస్తున్నారని వైఎస్సార్ సీపీ ఉండి ఎమ్మెల్యే అభ్యర్థి పీవీఎల్ నరసింహరాజు చెప్పారు. స్థానిక నగర పంచాయతీ పరిధిలోని 6వ వార్డులో గురువారం పీవీఎల్ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సంతపేటలోని పలు వీధుల్లో పీవీఎల్‌కు మహిళలు హారతులు పట్టి స్వాగతం పలికారు. ఫ్యాన్ గుర్తుకు ఓట్లు వేసి గెలిపించాలని పీవీఎల్ నరసింహరాజు అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్ పాలనను, చంద్రబాబు పాలనకు తేడా గమనించాలని ప్రజలను కోరారు. పేదలు, మహిళల అభివృద్ధే లక్ష్యంగా అనేక సంక్షేమ పథకాలు అందించిన ఘనత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. గతంలో ఇంతగా సంక్షేమ పథకాలు అందించిన ప్రభుత్వం లేదన్నారు. గత ఎన్నికల్లో నియోజకవర్గంలో టీడీపీకి చెందిన వ్యక్తిని ఎమ్మెల్యేగా గెలిపించుకున్నారని, ఆయన ఐదేళ్లు అదృశ్యమై, మళ్లీ ఎన్నికలు వచ్చిన తరువాత ప్రత్యక్షమయ్యారని ఎద్దేవా చేశారు. నియోజకవర్గంలో ఐదేళ్లపాటు పదవి లేకున్నా ఇంటింటికీ తిరిగి ప్రజా సమస్యల్ని, గ్రామ సమస్యల్ని తెలుసుకున్నానన్నారు. గ్రామాల అభివృద్ధికి నిధుల మంజూరుకు కృషి చేసినట్లు పీవీఎల్ చెప్పారు. నిధులు మంజూరై టెండర్లు పూర్తయిన తరువాతే కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభించానని, నెల, రెండు నెలల్లోనే ఆయా పనులు పూర్తి చేసి ప్రారంభించినట్లు పీవీఎల్ తెలిపారు. ప్రజల మనిషి కావాలా, వ్యాపారం చేసుకునే వ్యక్తిని మళ్లీ ఎన్నుకుంటారో మీరే తేల్చుకోవాలని సూచించారు. మా నాయకుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దమ్ము, ధైర్యం ఉన్నందునే ఒంటరిగా పోటీ చేస్తున్నారని చెప్పారు. పొరుగు పార్టీల పొత్తులు మాకు అక్కర్లేదని, ప్రజా పొత్తుతోనే ఎన్నికలకు సిద్ధమయ్యామన్నారు. గత ఐదేళ్లలో చేసిన అభివృద్ధి, సంక్షేమంతో మీకు మేలు జరిగితేనే ఓటు వేయండని ధైర్యంగా అడిగే దమ్మున్న నాయకుడు జగన్ అని అన్నారు. సంక్షేమ పథకాలకు అనేకసార్లు జగన్ బటన్ నొక్కారని, వచ్చే ఎన్నికల్లో రెండు సార్లు ఫ్యాన్ గుర్తుపై బటన్ నొక్కి మీ భవిష్యత్‌కు, పిల్లల భవిష్యత్‌కు బాట వేసుకోవాలని పిలుపునిచ్చారు. సంక్షేమ పథకాలు మళ్లీ కావాలంటేనే జగన్‌ను గెలిపించాలని, నియోజకవర్గ అభివృద్ధి జరగాలంటే ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని పీవీఎల్ కోరారు. కార్యక్రమంలో భీమవరం అసెంబ్లీ పరిశీలకులు మోటుపల్లి గంగాధరరావు, నగర పంచాయతీ చైర్‌పర్సన్ జామి హైమావతి, వైస్ చైర్మన్లు పుప్పాల పండు, వంగా జ్యోత్స్న, విప్ పడాల శ్రీనివాసరెడ్డి, త్రిసభ్య కమిటీ చైర్మన్ కేశిరెడ్డి మురళీ, ఏఎంసీ చైర్మన్ ఎస్కే. రసూల్ బీబీ, మెప్మా అధ్యక్షురాలు మోరా జ్యోతి, తూర్పుకాపు కార్పొరేషన్ డైరెక్టర్ జగ్గురోతు విజయ్‌కుమార్, గౌడ కార్పొరేషన్ డైరెక్టర్ మేకా పార్వతి, పట్టణ వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు అంబటి రమేష్, శిరపు శ్రీనివాస్, కుంచాడ బాబ్జీ, గుండా సుందరరామనాయుడు, పలువురు కౌన్సిలర్లు, దేవస్థానం చైర్మన్లు, నాయకులు పాల్గొన్నారు.

డీఎన్నార్ కళాశాల ప్రిన్సిపాల్ అంజన్‌కుమార్‌కు సత్కారం



భీమవరం డీఎన్నార్ కళాశాల ప్రిన్సిపాల్ అంజన్‌కుమార్‌ను సత్కరిస్తున్న దృశ్యం

భీమవరం: పట్టణంలోని డీఎన్నార్‌కు ఇంజనీరింగ్ కళాశాలకు ఎన్‌బీఏ అక్రిడేషన్ రావడానికి కళాశాల అధ్యాపకులు, సిబ్బంది చిత్తశుద్ధితో పనిచేయడమేనని కళాశాల అధ్యక్షుడు గోకరాజు వెంకటనర్సింహరాజు అన్నారు. కళాశాలకు ఎన్‌బీఏ గుర్తింపు లభించిన సందర్భంగా గురువారం ప్రిన్సిపాల్ ఎం.అంజన్‌కుమార్‌ను సత్కరించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. తమ కళాశాలలో సాంకేతిక విద్యలో పురోగతితోపాటు విద్యాభాసం, నాణ్యత రోజు రోజుకు పెరుగుతుందని దీనిని గుర్తించి ఎన్‌బీఏ, అక్రిడేషన్ లభిందన్నారు. కళాశాల కార్యదర్శి గాదిరాజు సత్యనారాయణ రాజు(బాబు) మాట్లాడుతూ అక్రిడేషన్ రావడానికి కృషి చేసినందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ బివిఎస్ వర్మ పాల్గొన్నారు.

ఉండి ఎమ్మెల్యేగా పీవీఎల్‌ను గెలిపించుకుంటాం

ఏఎంసీ మాజీ చైర్మన్ మన్నే నాగరాజు



బొండాడ గ్రామంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో పీవీఎల్

కాళ్ల: ఉండి ఎమ్మెల్యేగా పీవీఎల్ నరసింహరాజును అత్యధిక మెజార్టీతో గెలిపించుకుంటామని ఉండి మాజీ ఏఎంసీ చైర్మన్ మన్నే నాగరాజు, మాజీ ఎంపీపీ కందుల వెంకట మల్లికార్జునరావు తెలిపారు. కాళ్ల మండలం బొండాడ గ్రామంలో గురువారం పార్టీ నాయకులతో ఆత్మీయ సమావేశ నిర్వహించారు. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలకు అండగా నిలిచిన వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిగా చేసుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందన్నారు. గ్రామాభివృద్ధికి ఎంతో కృషి చేసిన పీవీఎల్ నరసింహరాజును గెలిపించుకుని వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి కానుకగా ఇద్దామని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభ్యర్థి పీవీఎల్ నరసింహరాజు మాట్లాడుతూ తనను ఎమ్మెల్యేగా గెలిపిస్తే నియోజవర్గ అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రతి గ్రామంలోనూ ప్రజల ఆదరణ చూస్తుంటే ఎంతో ఆనందంగా ఉందని, జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో తాము కూడా భాగస్వాములవటం ఎంతో సంతృప్తిని ఇస్తుందన్నారు. నరసాపురం ఎంపీ అభ్యర్థిగా గూడూరి ఉమాబాల, ఎమ్మెల్యే అభ్యర్థిగా తనకు ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు మన్నె శ్రీనివాస్ మందపాటి రవి, మన్నే సోమేశ్వరరావు, మందపాటి వెంకన్న, పెన్మెత్స రంగరాజు, కరుణాకర్, ప్రసన్నకుమార్, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

తాగునీటి సరఫరాపై ప్రత్యేక దృష్టి పెట్టండి

భీమవరం (ప్రకాశంచౌక్): తాగునీటి సరఫరాపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని జాయింటు కలెక్టరు ప్రవీణ్ ఆదిత్య అధికారులను ఆదేశించారు. గురువారం స్థానిక కలెక్టరేటు వశిష్ట కాన్ఫరెన్స్ హాల్‌లో వేసవి కాలం సందర్భంగా చలివేంద్రాలు ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా జాయింటు కలెక్టరు మాట్లాడుతూ రానున్న మూడు నెలలో జిల్లాలో ఎండల తీవ్రత ఎక్కువగా ఉంటుందన్నారు. ప్రజలు వడదెబ్బ బారిన పడకుండా అవసరమైన ముందస్తు చర్యలు తీసుకోవాలని. చిన్నారులు, గర్భిణులు, బాలింతలు, వృద్ధుల ఆరోగ్య పరిరక్షణకు అత్యధిక ప్రాధాన్యతను ఇవ్వాలని సూచించారు. బస్ స్టాండ్‌లో, రైల్వేస్టేషన్, పరిశ్రమలు, ఉపాధి హామీ కూలీలు, కార్మికులు ఉదయం, సాయంత్రం పనులు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. పనులు చేసే చోట చలి వేంద్రాలు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డి.మహేశ్వర రావు మాట్లాడుతూ ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్న దష్ట్యా ప్రజలు అత్యవసరం అయితే తప్ప బయటకి రాకూడదని, ఒకవేళ బయటకి రావాల్సి వస్తే తగు జాగ్రత్తలు తీసుకోని బయటకి వెళ్లాలని అన్నారు. ఈ సమావేశంలో ఆర్డీవోలు కె.శ్రీనివాసులు రాజు, ఎం.అచ్యుత అంబరీష్, కె చెన్నయ్య, జిల్లా వార్డు, గ్రామ సచివాలయాల అధికారి కె.సి.హెచ్.అప్పారావు, జిల్లా పంచాయతీ అధికారి ఆర్.విక్టర్, తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీ శ్రేణులు సైనికుల్లా పనిచేయాలి

పెదఅమిరం నేతల పిలుపు



పెదఅమిరంలో సమావేశమైన వైఎస్సార్ సీపీ నేతలు

కాళ్ల: వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకునేందుకు, ఉండి ఎమ్మెల్యేగా పీవీఎల్ నరసింహరాజును అత్యధిక మెజార్టీతో గెలిపించేందుకు వైఎస్సార్ సీపీ శ్రేణులు సైనికుల్లా పనిచేయాలని ఆ పార్టీ పెదఅమిరం నాయకులు పిలుపునిచ్చారు. గ్రామంలో పార్టీ శ్రేణులతో నిర్వహించిన సమావేశంలో కోపల్లె సొసైటీ అధ్యక్షుడు వేగేశ్న జయ రామకృష్ణంరాజు, గ్రామ సర్పంచ్ దొక్కు సోమేశ్వరరావు, పార్టీ సీనియర్ నాయకులు జవ్వా ది సత్యనారాయణ మాట్లాడారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ గ్రామాల అభివృద్ధికి తోడ్పాటునందిస్తున్న పీవీఎల్ నరసింహరాజును ఎమ్మెల్యేగా గెలిపించుకుని వైఎస్ జగన్‌కు కానుకగా ఇవ్వాలని కోరారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో పెదఅమిరం గ్రామంలో ప్రతి ఇంటికీ సంక్షేమ లబ్ధి అందిందని, అలాగే గ్రామంలో సీసీ డ్రెయిన్లు, సీసీ రహదారులతోపాటు, సచివాలయ భవనాలు, హెల్త్ సెంటర్లు నిర్మించుకుని గ్రామాన్ని అభివృద్ధి చేసుకున్నట్లు చెప్పారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు ఒకతాటిపైకి వచ్చి పీవీఎల్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించుకుందామని ప్రతిన బూనారు. ఈ సమావేశంలో గ్రామ ఉపసర్పంచ్ జవ్వాది కిషోర్, సుబ్బరాజు, బాలాజీ, జయకృష్ణ, సంసాన్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

తాగునీటి ఎద్దడి తలెత్తకుండా చూడండి

ఎంపీడీవో ఎస్ రవీంద్ర



మాట్లాడుతున్న ఎంపీడీవో, ఈవోపీఆర్‌డీ

ఉండి: వేసవిలో గ్రామాల్లో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా అధికారులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ఎంపీడీవో ఎస్ రవీంద్ర అన్నారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో గ్రామ పంచాయతీ కార్యదర్శులు, ఏఎస్ఎంలు, సచివాలయ ఇంజినీరింగ్ అసిస్టెంట్‌లతో ఎంపీడీవో తాగునీటి సరఫరాపై ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో, ఇతర అధికారులు మాట్లాడుతూ గత వేసవి అనుభవాలను దృష్టిలో ఉంచుకుని గ్రామాల్లో ఎక్కడా మంచినీటి సమస్య లేకుండా వెంటనే చర్యలు తీసుకోవాలని అన్నారు. ముఖ్యంగా ఆయా గ్రామ శివారు ప్రాంతాలకు తాగునీటి సరఫరాపై స్థానికులతో మాట్లాడి చేపట్టాల్సిన చర్యలపై ప్రణాళికలు సిద్ధం చేయాలని అన్నారు. కొత్తగా పైపులైన్ విస్తరణ చేసిన ప్రాంతాల్లో నీటి సరఫరాపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. అలాగే ప్రతి గ్రామంలోని మంచినీటి చెరువులను పూర్తిస్థాయిలో నీటితో నింపుకోవాలని సూచించారు. కాలువలు కట్టే సమయానికి పూర్తిస్థాయిలో నీటి మట్టాలతో వేసవిని తట్టుకునేలా అన్నిజాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఇరిగేషన్, ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు, ఈవోపీఆర్‌డీ ఎం రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు.

కూటమి గెలిస్తే చంద్రబాబే సీఎం

పులపర్తి రామాంజనేయులు

భీమవరం : ఎన్నికల అనంతరం కూటమి గెలిస్తే, రాష్ట్రానికి చంద్రబాబే ముఖ్యమంత్రి అవుతారని, దానికి జనసేన అధినేత పవన్‌కల్యాణ్ నాయకత్వం వహిస్తారని పశ్చిమగోదావరి జిల్లా భీమవరం నియోజకవర్గ జనసేన ఎమ్మెల్యే అభ్యర్థి పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు. గురువారం భీమవరంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.

ఫార్మసీ విద్యార్థులకు బియోసిమిలర్స్ కంపెనీలో అవకాశాలు



జాతీయ సదస్సులో మాట్లాడుతున్న నర్సింహరావు

భీమవరం: ఫార్మసీ చేసిన విద్యార్థులకు బియోసీమిలర్స్ కంపెనీలో అద్భుతమైన అవకాశాలున్నాయని హైదరాబాద్‌కు చెందిన క్లీన్స్ బయోటెక్ లిమిటెడ్ సీఈవో అండ్ఎండీ డాక్టర్ ఎన్ నర్సింహరావు చెప్పారు. భీమవరం పట్టణంలోని విష్ణు ఫార్మశీ కళాశాలలో గురువారం నిర్వహించిన ఫ్రామిలాన్-2024 జాతీయ సదస్సులో ఆయన మాట్లాడారు. ప్రపంచంలోనే మొట్టమొదటిసారిగా బియోసిమిలర్ మోనోక్లోనల్ యాంటీబాడీ అయిన రీటుక్సీమాబ్‌ను మన దేశమే ఆవిష్కరించిందన్నారు. బియోసిమిలర్స్ మార్కెట్ విలువ 2030 నాటికి 75 బిలియన్ డాలర్స్‌కు చేరనుందని నర్సింహరావు తెలిపారు. అనంతరం విద్యార్థులకు నిర్వహించిన మేధాక్విజ్-2024 విజేతలైన విశాఖపటనం విజ్ఞాన్ యూనివర్శిటీ (ప్రథమ), గీతం యూనివర్శిటీ(ద్వితీయ), గుంటూరుకు చెందిన చేబ్రోలు హనుమయ్య ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్ కళాశాల(తృతీయ) విజేతలుగా నిలవగా వారికి బహుమతులను అందచేశారు. ఈ కార్యక్రమంలో నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ న్యూటీరిషన్ మాజీ డైరెక్టర్ డాక్టర్ ఎన్ హరిశంకర్, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కేఎస్ నటరాజ్, కళాశాల అడ్మినిస్ట్రేషన్ డైరెక్టర్ జె ప్రసాదరాజు పాల్గొన్నారు.

ప్రతి వాహనాన్నీ క్షుణ్ణంగా తనిఖీ చేయాలి

భీమవరం అర్బన్: సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో ఏర్పాటు చేసిన చెక్ పోస్టుల్లో ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని జిల్లా ఎస్పీ డాక్టర్ అజిత వేజెండ్ల పోలీస్ సిబ్బందిని ఆదేశించారు. భీమవరం మండలంలోని లోసరి గ్రామంలో జిల్లా సరిహద్దులో జాతీయ రహదారిపై ఏర్పాటు చేసిన చెక్ పోస్టును జిల్లా ఎస్పీ అజిత వేజెండ్ల గురువారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీసు సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్న నేపథ్యంలో ప్రజలు ఇతర ప్రాంతాలకు వెళ్లేటప్పుడు రూ. 50,000 నగదు నుంచి తీసుకెళ్లవద్దని, ఒకవేళ అవసరాల రీత్యా తీసుకెళ్తే ఆ నగదుకు సంబంధిత ఆధారాలు, ధ్రువీకరణ పత్రాలు అధికారులకు చూపించాలన్నారు. ప్రజలు, ప్రజా ప్రతినిధులు, రాజకీయ పార్టీల నాయకులు ఎన్నికల నియమావళిని పాటిస్తూ వాహనాల తనిఖీల సమయంలో చెక్‌పోస్ట్ వద్ద ఉన్న పోలీసు సిబ్బందికి సహకరించాలని కోరారు. రూరల్ సీఐ సత్య కిషోర్, ఎస్సై జి రాజు పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

రొయ్య రైతులను ఆదుకోవాలి

భీమవరం: రొయ్యల కొనుగోలును ప్రాసెసింగ్ ప్లాంట్ల యజమానులు తగ్గించడంతో ధరలు తగ్గిపోయి రైతులు ఇబ్బందులు పడుతున్నారని ఆక్వా రైతుల సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గాదిరాజు వెంకట సుబ్బరాజు ఆందోళన వ్యక్తం చేశారు. గురువారం భీమవరంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు. దీనిపై అధికారులు చర్యలు తీసుకుని ప్రాసెసింగ్ ప్లాంట్స్ యజమానులు పూర్తిస్థాయి సామర్థ్యంలో రొయ్యలు కొనుగోలు చేసే విధంగా చర్యలు తీసుకుని రైతులను ఆదుకోవాలని సుబ్బరాజు కోరారు.

ప్రశాంత ఎన్నికల నిర్వహణకు సహకరించండి



సమావేశంలో మాట్లాడుతున్న భీమవరం రూరల్ సీఐ వై సత్య కిషోర్

పాలకోడేరు: సార్వత్రిక న్నికలు ప్రశాంతంగా జరిగేందుకు సహకరించాలని భీమవరం రూరల్ సీఐ సత్య కిషోర్, ఎస్సై నాలం శ్రీనివాసరావు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. పశ్చిమగోదావరి జిల్లా ఎస్పీ అజిత వేజెండ్ల ఆదేశాల మేరకు గురువారం పాలకోడేరులోని రైతు భరోసా కేంద్రంలో అధికారులతో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. అల్లరి చిల్లర పనులు చేసి కేసుల్లో ఇరుక్కోవద్దని హితవు పలికారు. ఎటువంటి గొడవలు జరగకుండా చూసి పాలకోడేరు మండలానికి మంచిపేరు తీసుకు రావాలని ఎస్సై కోరారు. ఈ సమావేశంలో మండల వ్యవసాయ అధికారి వి.నారాయణరావు, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ ఎం.నాగభూషణం నాయుడు, వీఆర్వోలు గ్రామస్తులు పాల్గొన్నారు.

సర్కారీ బడులకు మహర్దశ..

ఆకివీడు: గతంలో కూలడానికి సిద్ధంగా ఉండే భవనాలు.. పెచ్చులూడుతున్న శ్లాబ్‌లు.. తరగతి గదుల్లో వర్షం నీరు... అధ్వానంగా మరుగుదొడ్లు.. తాగడానికి మంచినీళ్లు లేని దుస్థితి.. ఇది ఒకప్పుడు ప్రభుత్వ పాఠశాలల దుస్థితి. దీంతో ప్రభుత్వ బడుల్లో చదువుకోవడానికి విద్యార్థులు నానా ఇబ్బందులు పడేవారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాకతో సర్కారీ బడులకు మహర్దశ పట్టింది. విద్యారంగంలో విప్లవాత్మక మార్పులకు సీఎం వైఎస్ జగన్ అనేక సంస్కరణలు చేపట్టారు. నాడు-నేడు పథకం ద్వారా కార్పొరేట్‌కు దీటుగా ప్రభుత్వ బడుల రూపురేఖలు మార్చివేశారు. అంగన్‌వాడీ నుంచి హైస్కూల్ స్థాయి వరకు అన్ని పాఠశాలలను ఆధునీకరించి రంగు రంగుల భవనాలతో సకల సదుపాయాలతో అభివృద్ధి చేశారు. రక్షిత మంచినీటి సదుపాయం, విద్యుత్, మరుగుదొడ్ల సదుపాయం కల్పించారు. తరగతి గదులలోనూ, ల్యాబ్‌ల వద్ద ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఎల్ఈడీలు, ఐఎఫ్‌బీ ప్యానల్స్ , గ్రీన్ బోర్డులు, కంప్యూటర్లు అందుబాటులోకి తీసుకువచ్చారు. బైజూస్ ప్యాడ్‌ల ద్వారా ఆధునిక విద్యను అందిస్తున్నారు. దీంతో ప్రభుత్వ పాఠశాలల్లో చేరే విద్యార్థుల సంఖ్య రోజురోజుకు పెరుగుతోంది. విద్యారంగంపై సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తీసుకున్న ప్రత్యేక శ్రద్ధను పలువురు ఈ సందర్భంగా అభినందిస్తున్నారు.



మందపాడులో అభివృద్ధి పరచిన పాఠశాల



కళకళలాడుతున్న ఆకివీడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల భవనం



పాఠశాలలో నూతన బల్లలు

ఆధునిక విద్య బాగుంది



ఆధునిక పరికరాలతో విద్యా బోధన చాలా బాగుంది. పాఠశాలలో ఐఎఫ్‌బీ ప్యానల్స్ బైజూస్ ప్యాడ్‌ల ద్వారా విద్యా బోధన మాకు బాగా అర్థమవుతోంది. సీఎం జగన్ సార్‌కు కృతజ్ఞతలు.

– బి.టిక్షిత, 8వ తరగతి, జెడ్పీ స్కూల్, ఆకివీడు

అన్ని సౌకర్యాలూ కల్పించారు



మా పాఠశాలలో అన్ని సౌకర్యాలు కల్పించారు. తాగడానికి మంచి నీళ్లు అందుబాటులో ఉన్నాయి. డెస్కులలో పుస్తకాలు, బ్యాగ్‌లు పెట్టుకునేందుకు అనువుగా ఉంది. ఆడుకునేందుకు క్రీడా స్థలం కూడా బాగుంది.

– వై.చైతన్య, 8వ తరగతి, జెడ్పీ ఉన్నత పాఠశాల ఆకివీడు

సంతోషంగా ఉంది



పాఠశాలలోకి వచ్చిన వెంటనే ఎంతో సంతోషంగా ఉంటుంది. అన్ని వసతులూ ఉన్నాయి. పాఠశాల ప్రాంగణంలో, గోడలపైన వేసిన జాతీయ నాయకుల చిత్రాలు ఎంతగానో అలరిస్తున్నాయి. పాఠశాలలను అభివృద్ధి చేసిన సీఎం జగన్ మావయ్యకు ధన్యవాదాలు. యిర్రింకి లక్ష్మీ శ్రీనివాస్, 7వ తరగతి, జెడ్పీ స్కూల్, ఆకివీడు

కళకళలాడుతున్న పాఠశాలలు



విద్యార్థుల భవిష్యత్ కోసం సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి పరిచేందుకు చర్యలు తీసుకున్నారు. ఉండి నియోజకవర్గంలో నాడు-నేడులో రూ.5,440.30 లక్షల వ్యయంతో పాఠశాలల్లో 343 పనులు చేపట్టారు. శిథిలావస్థకు చేరిన పాఠశాలలకు కొత్త రూపురేఖల్ని తీసుకువచ్చారు. దీంతో అధునాతన భవనాలతో పాఠశాలలు కళకళలాడుతున్నాయి. విద్యకు సీఎం జగన్ తీసుకున్న నిర్ణయాల్ని ప్రజలు అభినందిస్తున్నారు.

– పీవీఎల్ నరసింహరాజు, ఉండి ఎమ్మెల్యే అభ్యర్థి